1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 147 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 11 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 147 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 11 April 2025 PAGES : 8 PRICE : 3/-

## సుంకాలపై మోదీ మాట్లాడరేం?

### ఏఐసీసీ సమావేశంలో రాహుల్




(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 10)

ఆర్థిక పెనుముప్పు ముంచుకొస్తున్నా సుంకాల విషయంలో అమెరికా ఒత్తిడికి ప్రధాని నరేంద్ర మోదీ తలొగ్గుతున్నారని, అగ్రరాజ్యాన్ని పల్లెత్తుమాట అనకుండా మౌనం వహిస్తున్నారని లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. బుధవారం అహ్మదాబాద్‌లో 'అఖిల భారత కాంగ్రెస్ కమిటీ' (ఏఐసీసీ) సమావేశంలో ఆయన ప్రసంగించారు. "గతంలో మోదీ అమెరికా వెళ్లినప్పుడు అధ్యక్షుడు ట్రంప్‌ను ఆలింగనం చేసుకున్నారు. ఆయన్ని తన స్నేహితునిగా చెప్పేవారు. ఈమధ్య వెళ్లినప్పుడు వారి ఆలింగనం ఫొటో మీరు చూడగలిగారా? అది ఎలా మాయమైంది? 'ఈసారి మేం హత్తుకోం. మీపై కొత్తగా సుంకాలు విధిస్తాం' అని మోదీకి ట్రంప్ తెగేసి చెప్పేశారు. దానిపై మోదీ ఒక్కమాటా చెప్పలేకపోయారు. మనపై వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారుడు మహమ్మద్ యూనస్ మాత్రం మోదీ సరసనే ఇటీవల ఆసీనులయ్యారు. కరోనా వచ్చినప్పుడు పళ్లేలపై కొట్టి శబ్దాలు మిగతా 2లో

## కొత్త వక్ఫ్ చట్టాన్ని అమలుచేయబోం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 10)



పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. మైనారిటీలు, వారి ఆస్తులను రక్షిస్తానని హామీ ఇచ్చారు. కోల్‌కతాలో బుధవారం జైన సమాజం నిర్వహించిన ఒక కార్యక్రమంలో దీదీ పాల్గొన్నారు. కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. మైనారిటీలు, వారి ఆస్తులను రక్షిస్తానని హామీ ఇచ్చారు. కోల్‌కతాలో బుధవారం జైన సమాజం నిర్వహించిన ఒక కార్యక్రమంలో దీదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "వక్ఫ్ సవరణ చట్టం అమలు కారణంగా ముస్లింలు బాధపడుతున్నారని నాకు తెలుసు. మిగతా 2లో

## దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి

# 100 పడకల ఆసుపత్రి

- 13న ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్
- 1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం
- మంగళగిరి ప్రజల దశాబ్దాల కల ఆసుపత్రి నిర్మాణం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 10)



మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేయనున్నారు.

**దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం**

ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

**1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం**

చినకాకాని వద్ద 100 పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్తులో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేష్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్**

యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో అంతగా కొట్లాడి మంగళగిరి మిగతా 2లో

## జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా జగన్ మాట్లాడారు

- పోలీసుల బట్టలు ఊడదీస్తానని జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన పురందేశ్వరి
- పోలీసు వ్యవస్థలో 5 వేల మంది మహిళలు ఉన్నారనే విషయాన్ని జగన్ గుర్తించాలని వ్యాఖ్య
- జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 10)



రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి పర్యటనలో పోలీసులపై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులను గుడ్డలు ఊడదీయిస్తానని జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ వ్యాఖ్యలను ఏపీ పోలీసుల అధికారుల సంఘం కూడా తప్పుబట్టింది. జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. మరోవైపు జగన్ వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి విమర్శలు గుప్పించారు. నాలుగో సింహంగా పరిగణించే పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని చెప్పారు. పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆమె అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా జగన్ మాట్లాడారని మండిపడ్డారు. పోలీసు వ్యవస్థలో దాదాపు 5 వేల మంది మహిళలు ఉన్నారనే విషయాన్ని జగన్ గుర్తించాలని చెప్పారు. పోలీసులందరినీ కించపరిచేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. పోలీసు వ్యవస్థకి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## తహవ్వుర్ రాణా అప్పగింత.. భారత్‌కు అతి పెద్ద దౌత్య విజయం



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 10)

ముంబయి పేలుళ్ల కేసులో నిందితుడు తహవ్వుర్ రాణాను గురువారం భారత్‌కు తీసుకురానున్న సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పందించారు. అతడి అప్పగింత భారత్‌కు అతిపెద్ద దౌత్య విజయంగా పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. 'భారతదేశానికి, ఇక్కడి ప్రజలకు హాని కలిగించే వ్యక్తులను ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం విడిచిపెట్టదు. బాంబు పేలుళ్లు ఎవరి హయాంలో జరిగాయో వారు అతడిని వెనక్కి తీసుకురాలేకపోయారు. కానీ, మేము వారిని తిరిగి తీసుకొస్తున్నాం. తహవ్వుర్ రాక భారత్‌కు అతిపెద్ద దౌత్య విజయం. ఇది మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజేస్తుంది' అని షా పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశానికి వ్యతిరేకంగా దాడులు చేసే వారిని మోదీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉంటుందన్నారు. 26/11 దాడిగా ప్రసిద్ధమైన ముంబయి ఉగ్రదాడికి రాణా సూత్రధారిగా వ్యవహరించాడు. అమెరికా తనను భారత్‌కు అప్పగించకుండా ఉండేందుకు అందుబాటులోని అన్ని న్యాయమార్గాలనూ రాణా ఉపయోగించుకున్నాడు. అయితే, వాటన్నింటి నుంచి అతడికి నిరాశే ఎదురయ్యింది. చివరగా ఇండియాకు అప్పగించవద్దంటూ అమెరికా సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ సైతం తిరస్కరణకు గురైంది. దీంతో అతడిని భారత్‌కు అప్పగించేందుకు మార్గం సుగమ మైంది. ఈక్రమం లోనే భారత్‌కు చెందిన అధికారుల బృందం అగ్రరాజ్యానికి వెళ్లి అవసరమైన పత్రాలు సమర్పించి చట్టపరమైన మిగతా 2లో

## ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో నేడు వైఎస్ జగన్ సమావేశం



- తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో సమావేశం
- నేతలకు దిశానిర్దేశం చేయనున్న వైఎస్ జగన్
- ఇప్పటికే తాడేపల్లికి చేరుకున్న ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 10)

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులతో సమావేశం కానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో జగన్ సమావేశమవుతారు. పార్టీ ముఖ్య నేతలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మండల ప్రెసిడెంట్‌లు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ముఖ్య నేతలతో పాటు నియోజకవర్గాల ఇన్ ఛార్జిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగే ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక మిగతా 2లో

## ఉప ప్రధానిగా నీతీశ్ కుమార్.. ?

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 10)

బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ దేశ ఉప ప్రధాని పదవిని చేపట్టనున్నారా..? ఇప్పుడు ఈ వార్త దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. భాజపా సీనియర్ నేత చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. మాజీ కేంద్రమంత్రి అశ్వినీ కుమార్ చౌబే తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. జేడీయూ అధినేత నీతీశ్ కుమార్‌ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నట్లు చెప్పారు. "ఎన్డీయేకు నీతీశ్ చేసిన సేవలు వెలకట్టలేనివి. సంకీర్ణ మిగతా 2లో



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కల్యాణ్ రామ్, విజయశాంతి అండ్ టీం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 10)

నందమూరి కల్యాణ్ రామ్ హీరోగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'అర్జున్ వైజయంతి'. ఈ మాస్ యాక్షన్ డ్రామాలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే కథానాయికగా సయీ మంజ్రేకర్ నటిస్తోంది. ఈ చిత్రం ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో కల్యాణ్ రామ్, విజయశాంతి అండ్ టీం ఇవాళ మిగతా 2లో

## ఏపీ సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరిగాయి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 10)

వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ లో ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. క్యాష్ అండ్ క్యారీ పద్ధతిలో దాదాపు రూ. లక్ష కోట్ల లావాదేవీలు జరిగాయని చెప్పారు. దీనిపై సీఐడీ విచారణ జరుగుతోందని తెలిపారు. మద్యం నాణ్యతపై 13 రకాల పరీక్షలను 5 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏపీ సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరిగాయని, దీనివల్ల రాష్ట్రానికి మరింత ఆదాయం వస్తోందని తెలిపారు. బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు.

వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెడుతూ రెచ్చిపోయారని... తాను కూడా 44 రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉన్నానని కొల్లు రవీంద్ర తెలిపారు. టీడీపీని ఇబ్బంది పెట్టిన పోలీసులకు ప్రమోషన్లు ఇచ్చారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే కూటమి నేతల తలలు తీస్తామని ఒక మాజీ మంత్రి అన్నారని... అలాంటి వాళ్లపై కచ్చితంగా క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

## దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి
# 100 పడకల ఆసుపత్రి

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేశ్ పేర్కొన్నారు. అన్నట్లుగా రాష్ట్రంలోనే మూడో భారీ మెజార్టీ సాధించడంతో మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు.

**మంగళగిరి ప్రజల దశాబ్దాల కల**

1986లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ మంగళగిరిలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించారు. కాలక్రమేణా ఆసుపత్రి నిరాదరణకు గురికావడంతో కేవలం ఓపీ సేవలకు మాత్రమే పరిమితమైంది. అనేక సంవత్సరాలుగా మంగళగిరి ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచాలంటూ ప్రజలు ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి డిమాండ్ చేస్తున్నారు. వివిధ సందర్భాల్లో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ఎంతోమంది పాలకులకు వినతి పత్రాలు సమర్పించారు. అయినా ఫలితం లేదు. మంత్రి నారా లోకేశ్ రాకతో ఆసుపత్రి కల సాకారం కానుంది. మంగళగిరిలో ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి భవనం శిథిలం కావడం, ఇతర ఇబ్బందుల నేపథ్యంలో ప్రభుత్వ వైద్యశాలను చినకాకానికి మార్చి వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి స్థలాన్ని కేటాయించడం జరిగింది.

**అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా మంగళగిరి**

దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో మూడువేల మందికి శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో రూ.వెయ్యి కోట్ల ఆస్తిపై శాశ్వత హక్కు కల్పిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందించేందుకు త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. వీటితో పాటు చెరువులు, పార్క్‌లు అభివృద్ధి చేయనున్నారు. కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ భవనాలు నిర్మించనున్నారు. ఎన్నికలకు ముందే మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 26 అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నారా లోకేశ్ ప్రజల మనస్సు గెలుచుకున్నారు.

# సుంకాలపై మోదీ మాట్లాడరేం?

చేయాలని చెప్పినట్లే ఇప్పుడు ఆర్థిక తుపాను ముంచుకువస్తున్నా మన ప్రధాని ఎక్కడో దాక్కొన్నారు" అని విమర్శించారు. తన నానమ్మ ఇందిరాగాంధీకి ఉన్నంత ధైర్యం మోదీకి లేదని, ఆయన విదేశీ నేతల ముందు వంగివంగి దండాలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు.

**ఇతర మతాల ఆస్తులపైనా ఆరెస్సెస్ కళ్లు**

నూతన వక్ఫ్ చట్టం రాజ్యాంగ విరుద్ధమని, అది మత స్వేచ్ఛపై దాడి అని రాహుల్ అన్నారు. "వక్ఫ్ ఆస్తుల తర్వాత ఇతర మైనారిటీల ఆస్తులపై భాజపా, ఆరెస్సెస్‌లు దృష్టి సారించాయి. త్వరలోనే క్రైస్తవులు, సిక్కుల ఆస్తుల జోలికి వెళ్తారు. ఆరెస్సెస్‌తో ముడిపడిన ఒక పత్రికలో వచ్చిన వ్యాసం ఆ విషయాన్ని వెల్లడిస్తోంది. రిజర్వేషన్లకు ఉన్న 50% పరిమితిని బద్దలుగొడతాం. దీనిపై తెలంగాణ మాదిరిగానే దేశమంతా చేస్తాం" అని చెప్పారు.

## కొత్త వక్ఫ్ చట్టాన్ని అమలుచేయబోర

నమ్మకం ఉంచండి. బెంగాల్‌లో విభజించు- పాలించు అనేది జరగదు. ఒకప్పుడు బంగ్లాదేశ్, పాకిస్థాన్, భారతదేశం కలిసి ఉండేవి. తర్వాతే విభజన జరిగింది. ఇక్కడే ఉండిపోయిన మైనారిటీలకు రక్షణ కల్పించడం మన బాధ్యత. దీదీ ఉన్నంతకాలం మిమ్మల్ని, మీ ఆస్తుల్ని రక్షిస్తుందని మాత్రం మరచిపోవద్దు" అని మమత చెప్పారు.

# తహవ్వుర్ రాణా అప్పగింత.. భారత్‌కు అతి పెద్ద దౌత్య విజయం

లాంఛనాలను పూర్తి చేసింది. బుధవారం రాత్రి 7:10 గంటలకు ప్రత్యేక విమానంలో తహవ్వుర్‌ను తీసుకుని అధికారులు ఇండియాకు బయలుదేరారు. గురువారం మధ్యాహ్నం వీరు ఇక్కడికి చేరుకునే అవకాశాలు ఉన్నాయి. ఇక్కడికి వచ్చాక అతడిని ఎన్ఐఏ అధికారికంగా అరెస్టు చేసి.. తిహాడ్ జైలుకు తరలించనున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే జైలు చుట్టూ కట్టుదిట్టమైన భద్రతను సైతం ఏర్పాటుచేశారు. తహవ్వుర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి. 2008లో నవంబరు 26న జరిగిన ఈ దాడిలో 166 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో నేడు వైఎస్ జగన్ సమావేశం

విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, కూటమి ప్రభుత్వం అమలు చేయని ఎన్నికల హామీలపై ప్రజా పోరాటం, పార్టీ బలోపేతం తదితర అంశాలపై జగన్ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎంపీపీ, జడ్పీ ఉప ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన నేతలతో వైఎస్ జగన్ వరుస సమావేశాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈరోజు ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో జగన్ సమావేశమవుతున్నారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఇప్పటికే వైసీపీ నేతలు తాడేపల్లికి చేరుకున్నారు.

# ఉప ప్రధానిగా నీతీశ్ కుమార్.. ?

ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సేవలను గుర్తించి ఆయనకు డిప్యూటీ పీఎం పదవి ఇవ్వాలన్నది నా కోరిక. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. ఒకవేళ అదే జరిగితే.. బిహార్ నుంచి ఆ స్థానానికి చేరిన రెండో వ్యక్తిగా నీతీశ్ నిలుస్తారు" అని అన్నారు. అంతకుముందు బిహార్ నుంచి బాబూ జగ్జీవన్ రామ్ ఉపప్రధానిగా పనిచేశారు. ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనుంది. నీతీశ్ మరోసారి ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకుంటున్నారు. రెండు దశాబ్దాలకుపైగా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న నీతీశ్.. ముఖ్యమంత్రి పదవిపై ఆశతో మళ్లీ కూటమి మారే ప్రయత్నం చేస్తారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏ పార్టీతో జట్టుకట్టినా ముఖ్యమంత్రి స్థానం మాత్రం ఆయనదే. రాష్ట్రంలో ఈ రాజకీయాలతో కూటమిలో రెండోస్థానానికే పరిమితమైన భాజపా.. ఆయన్ను గౌరవప్రదంగా పక్కన పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే సీఎం అభ్యర్థిగా నీతీశ్ కుమార్‌ను ప్రకటించేందుకు భాజపా ఆసక్తి చూపడం లేదంటూ ఇటీవల ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల మధ్య భాజపా నేత ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కల్యాణ్ రామ్, విజయశాంతి అండ్ టీం

తిరుమల స్వామివారిని దర్శించుకుంది. ఈ సందర్భంగా వారు శ్రీవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు చిత్ర బృందానికి ఆశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలి
# ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 10)

ఒంగోలు నగరంలోని కుటుంబ సాధికార సభ్యులు తమ పరిధిలోని ప్రజలను కలుస్తూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని జఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు సూచించారు. ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో పలు డివిజన్లకు చెందిన కుటుంబ సాధికార సభ్యులతో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు. ఒక్కో కుటుంబ సాధికార సభ్యుని పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. తమకు కేటాయించిన కుటుంబాల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి ఏలాంటి పథకాలు అందుతున్నాయో తెలుసుకుంటూ ఉండాలన్నారు. ఎవరికైనా పథకాలు అందుకుంటే వారు వాటిని పొందేలా చూడాలని దామచర్ల జనార్దన్ రావు సూచించారు.





# 16న అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవ కార్యక్రమం

## ఏపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీకి ఆహ్వానం
## ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, ఆర్యవైశ్య జిల్లా ప్రతినిధులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 10)



ఈ నెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కనిగిరి, ఎంబీఆర్ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహిస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకల కార్యక్రమానికి ఆహ్వానించుటకు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు విచ్చేసి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ని వేడుకలకు తప్పకుండా రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య ప్రతినిధులు తమ ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను, రాజకీయంలో వారికి సముచిత స్థానం కల్పించాలని జిల్లా అధ్యక్షులకు విన్నవించారు. జిల్లా అధ్యక్షులు సానుకూలంగా స్పందించి వారి సమస్యల్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి పల్లపోతు వెంకటేశ్వర్లు, ముప్పల శ్రీనివాసులు, ఏ సుబ్బారావు, కే హనుమంతరావు, ఎంవి సాయికుమార్, సూరే కిరణ్, కే. సాయికుమార్, ఎం నాగరాజు, తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.






# ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములు

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 10)

మండలంలోని కేతగుడిపి పంచాయతీ పరిధిలోని బుడ్డపల్లిలో పశువుల బీడును ఆక్రమించారని గ్రామానికి చెందిన తమ్మిశెట్టి ఏడుకొండలు వారం రోజుల క్రితం సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఎంఓ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ త్రివినాగ్ విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి గోడలు నిర్మించారని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏడుకొండలు ఫిర్యాదు చేశారు. గ్రామ సర్వే నంబరు



112లో 6 ఎకరాలు, 113లో 7.9 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన కొందరు క్వారీలకు అమ్ముకున్నారని, సర్వే నంబర్ 109/1లో 2.76 ఎకరాలు, 109/3లో 5.86 ఎకరాల పశువుల మేతబీడు భూమిలో ప్లాట్లు వేసి అమ్ముకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వే నంబర్లు 294, 330, 317, 388, 291లోనూ ఆక్రమణలు జరిగాయని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. ఈ మేరకు గతంలో సబ్ కలెక్టర్ ఆక్రమిత స్థలాన్ని పరిశీలించి రికార్డులు ఏమైనా ఉన్నాయా అని వారిని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు తొలగించకపోతే చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ క్రమంలో గ్రామస్తుడు తమ్మిశెట్టి ఏడుకొండలు మాట్లాడుతూ అన్యాకాంతమైన భూములను స్వాధీనం చేసుకొని నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలతో పాటు నిరుపేదలకు ఇవ్వాలని ఆయన తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# 11 ఏళ్ళుగా ఖాళీగా కార్యకర్త పోస్టు



ఎమ్మెల్యే ఉగ్ర చొరవతో నియామకం ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు, గ్రామస్థులు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 10)
మండల కేంద్రంలోని గోపవరపువారిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఉంది. ఆ కేంద్రంలో పని చేసే కార్యకర్త జి సత్యవతి బదిలీ పై కనిగిరి వచ్చారు. దాంతో 2014 నుండి అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఖాళీగా ఉంది. 2014 తర్వాత రెండు ప్రభుత్వాలు మారినా కార్యకర్త నియామకం జరగలేదు. గతంలో ఒక సారి నోటిఫికేషన్ ఇచ్చినా రిజర్వేషన్ కేటగిరిలో ఎవరూ లేకపోవడంతో నోటిఫికేషన్ రద్దు అయ్యింది. కానీ ఆ తర్వాత పలు పర్యాయాలు అంగన్‌వాడీ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్ ఇస్తున్నా ఆ కేంద్రంకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వలేదు. 11 ఏళ్ళుగా రెగ్యులర్ కార్యకర్త లేకపోవడంతో లబ్ధిదారులు, చిన్నారులకు స్వయం పోషకాహారం సరిగా అందడం లేదు. ఇన్‌ఛార్జి కార్యకర్త చుట్టంచూపుగా వచ్చి వెళ్ళే వారు. గత ఎన్నికల సమయంలో కార్యకర్త లేకపోవడం పై ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర దృష్టికి స్థానికులు తీసుకెళ్ళారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్యకర్త నియామకం చేపడతామని ఎమ్మెల్యే ఉగ్ర హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు గత ఏడాది డిశంబర్ 20న నోటిఫికేషన్ ఇచ్చారు. జనవరిలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆ కేంద్రానికి గోపవరపు రామలక్ష్మి కార్యకర్తగా ఎంపిక కావడంతో ఆమెకు నియామక పత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆమెకు అందజేశారు. ఏళ్ళ తరబడి ఖాళీగా ఉన్న కార్యకర్త పోస్టుకు నియామకం జరిగేలా చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి టీడీపీ నాయకులు, స్థానికులు అభినందనలు తెలిపారు. అంతే గాక పామూరు మండలం నుచ్చుపొద అంగన్‌వాడీ కేంద్రం సహాయకురాలిగా టి రామచంద్రిక, పొనుగోడు సహాయకురాలిగా నారపురెడ్డి మల్లేశ్వరి, సిఎస్‌పురం మండలం మునగలవారిపల్లె మినీ అంగన్‌వాడీ కార్యకర్తగా షేక్ హసీనా, ఆర్‌కె పల్లి అంగన్‌వాడీ సహాయకురాలిగా బెజవాడ ప్రభావతిలకు ఎమ్మెల్యే ఉగ్ర నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సరోజిని, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు కె సుమతి, పద్మజ, టీడీపీ నాయకులు పులి ప్రతాప్‌రెడ్డి, నాగోతు శ్రీను, పువ్వాడ మల్లిఖార్జున్, వెంకట్, దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లు దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 10)
క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ క్రిష్ణతో కలసి ఆర్డీఓలు, తహసిల్దార్లు, మండల సర్వేయర్లతో సమావేశమై రెవెన్యూ అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా (తరువాయి 4లో...)

# నేటి నుంచి శ్రీ హరిహర క్షేత్రం 19వ వార్షికోత్సవ వేడుకలు

రెండు రోజులు జరగనున్న
హెూమాలు,
శాంతి కల్యాణం,
మహా అన్న సంతర్పణ
మాజీమంత్రి శిద్దా రాఘవరావు
ఆధ్వర్యంలో
విశేష హెూమాలు, పూజలు
హాజరుకానున్న ప్రముఖులు




4

# పేదలకు భూమి దక్కేవరకు పోరాటం ఆగదు

- అర్హులైన ప్రతి ఒక్కరికి నివేశిత స్థలాలు ఇవ్వాలి
- ఒంగోలులో ఒక సెంటు స్థానంలో రెండు సెంట్లు స్థలం పట్టాలు ఇవ్వాలి
- ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు కేటాయించాలి
- టిడ్కో ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలి
- ఈపాటికే ప్రభుత్వ భూములలో నివాసం ఉంటున్న
- పేదలకు పట్టాలు పంపిణీ చేయాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్
- లబ్ధిదారులతో కలిసి అగ్రహారం భూములను పరిశీలించిన
- కె రామకృష్ణ, ఈశ్వరయ్య, జిల్లా సిపిఐ బృందం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 10)
రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి నివేశిత స్థలం దక్కేవరకు పోరాటం ఆగదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని అగ్రహారం వద్ద గత వైసిపి ప్రభుత్వం 22 వేల మందికి పంపిణీ చేసిన భూములను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ ప్రకాశం జిల్లా సమితి నాయకులు, ఇళ్ల స్థలాల లబ్ధిదారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది పేదలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు వంతున నివేశిత స్థలం కోసం వేచి చూస్తున్నారన్నారు. అయితే ఒంగోలు నగరంలో అగ్రహారం వద్ద గత ప్రభుత్వం 4 వందల ఎకరాలకు పైగా కొనుగోలు చేసి 22 వేల మంది పేదలకు భరోసా పత్రాలు ఇచ్చిందన్నారు. భూమిలో రాళ్లు వేశారే తప్ప, ఏ ఒక్కరికి పొజిషన్ చూపలేదన్నారు. కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవన్నారు. చేతిలో పత్రాలను ఏం చేసుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం అనర్హుల పేరుతో ఎవరికి పొజిషన్ చూపలేదు అన్నారు. దీంతో ఒంగోలు నగరంలోని పేదలు అద్దె ఇళ్లల్లో మగ్గుతున్నారన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలు దాదాపుగా 80% పూర్తి అయినప్పటికీ లబ్ధిదారులకు ఎవరికి ఇవ్వలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం టిడ్కో గృహాలపై సీత కన్ను వేసి గృహాల నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. కనీస మామూలుగా వసతులు లేక టిట్కో గృహాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న తీరుగా మారాయన్నారు. ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన టిట్కో గ్రహాలు పూర్తి చేయడమే కాకుండా, మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈపాటికే ప్రభుత్వ భూములలో నివాసం ఉంటున్న పేదలకు వెంటనే ఇంటి పట్టాలు ఇవ్వటంతో పాటు, ఆయా కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలకు భూమి తెచ్చే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ మాజీ రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి నివేశిత స్థలాల పత్రాలు ఇచ్చారే తప్ప ఎవరికి పొజిషన్ చూపలేదు అన్నారు. ఎన్నికలలో ఓడిపోయిన తర్వాత తన స్వార్థం చూసుకొని వేరే పార్టీకి మారిపోయారన్నారు. ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూపేందుకు బాలినేని ఎక్కడ చొరవ చూపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం సెంటు స్థలం స్థానంలో రెండు సెంట్లు చొప్పనా (తరువాయి 4లో...)

# బాండెడ్ లేబర్ వ్యవస్థ నిర్మూలన పై దృష్టి సారించాలి



కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 10)
జిల్లాలో బాండెడ్ లేబర్ వ్యవస్థను పూర్తి స్థాయిలో నిర్మూలించేలా అన్ని శాఖల అధికారులు దృష్టి సారించడంతో పాటు బాండెడ్ లేబర్ వ్యవస్థ నుండి విముక్తి కాబడిన వారికి పునరావాసం కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో బాండెడ్ లేబర్ సిస్టం రద్దు యాక్ట్ 1976 పై అవగాహన కల్పించేందుకు అన్నీ శాఖల జిల్లా అధికారులకు, తహసిల్దార్లకు జిల్లా స్థాయి వర్క్ షాప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో బాండెడ్ లేబర్ వ్యవస్థను పూర్తి స్థాయిలో నిర్మూలించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడంతో పాటు బాండెడ్ లేబర్ వ్యవస్థ నుండి విముక్తి కాబడిన వారికి పునరావాసం కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేయాల్సిన భాధ్యత అందరిపై వుందన్నారు. ఇటీవల రెస్క్యూ చేసి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బాండెడ్ లేబర్ వ్యవస్థలో పనిచేస్తున్న వారిని గుర్తించి ఆ వ్యవస్థ నుండి బయటకు తీసుకురావడం జరిగిందన్నారు. కొత్తపట్నం మండలంలోని అల్లూరు, ఈతముక్కల గ్రామాలకు చెందిన ఏడు కుటుంబాల వారు పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో జామాయిల్ పనికి వెళ్ళగా, వారి అమాయకత్వాన్ని, అవసరాన్ని, పేదరికాన్ని అవకాశంగా చేసుకున్న యజమాని వారితో వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు, గర్భిణులు, బాలింతలచే బలవంతంగా పని చేయిసున్నట్లు అధికారుల దృష్టికి రావడంతో జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి వారిని వెట్టిచాకిరి వ్యవస్థ నుండి విడిపించడంతో పాటు వారికి రిలీఫ్ సర్టిఫికేట్స్ ఇవ్వడం, ప్రభుత్వం తరుపున నష్టపరిహారం ఇప్పించడం జరిగిందన్నారు. వీరిని వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడంలో కృషి చేసిన ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న ను, కొత్తపట్నం తహసిల్దార్‌ను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఎవరైనా వెట్టిచాకిరి వ్యవస్థ నుండి విడిపించినప్పటికినీ, వారు మరలా ఆ వెట్టి చాకిరి వ్యవస్థలోకి నెట్టబడకుండా వారికి పునరావాసం కల్పించి వారు సమాజంలో గౌరవంగా జీవించేలా వారికి ఉపాధి, స్థిర నివాసం, వారి పిల్లల భవిష్యత్ కోసం అందరూ పనిచేయాల్సిన అవసరం వుందన్నారు. అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని బాండెడ్ (తరువాయి 4లో...)



# పేదలకు భూమి దక్కేవరకు పోరాటం ఆగదు








పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంరాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మందికి పట్టణ ప్రాంతంలో సెంటు, గ్రామీణ ప్రాంతంలో ఒకటిన్నర సెంటు చొప్పున నివేశిత స్థలాల పత్రాలు ఇచ్చిందన్నారు. వాటి స్థానంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు చొప్పున పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు భూమి దక్కేవరకు సిపిఐ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకుముందుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ఈ పాటికే సరళా దేవి నగర్‌లో 2 కుటుంబాలు, దత్తాత్రేయ కాలనీలో 150 ఎస్టి కుటుంబాలు, కార్మిక నగర్‌లో 150 కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. వారందరికీ ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయటంతో పాటుగా, ఆయా కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముందుగా ఒంగోలు మల్లయ్య లింగం భవన్ నుండి సిపిఐ శ్రేణులు, వందలాదిమంది లబ్ధిదారులు, పేదలు భారీగా ఎర్రజెండా చేతబట్టి అగ్రహారం భూముల వద్దకు వెళ్లారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, వడ్డే హనుమారెడ్డి, కె వీరారెడ్డి, ఆర్ రామకృష్ణ, ఎం విజయ, ఎన్ మురళి, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట



వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీ రామ్ శ్రీనివాసులు, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ జిల్లా నాయకులు ఆర్. లక్ష్మి, ముత్తని అంజయ్య, గద్దల రవి, గద్దల బాలకోటయ్య, ప్రభాకర్ వందలాది మంది పేదలు, మహిళలు పాల్గొన్నారు.

## అర్జీలు ఇవ్వండి సమస్యలు పరిష్కారం చేస్తా

### కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 10)**

అర్జీలు ఇవ్వండి సమస్యలు పరిష్కారం చేస్తా అంటూ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వినూత్న కార్యక్రమం గురువారం నుంచి చేపట్టారు. అందులో భాగంగా కావలిలోని 31 డివిజన్లో కావలి మున్సిపల్ కమిషనర్ తో కలిసి పర్యటించి అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన పరిధిలో ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీటీ పత్తి విత్తనాలపై విత్తనాల షాపుల తనిఖీ



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 10)**

మండలంలో ఐదు విత్తనాల షాపుల్లో రాష్ట్ర స్థాయి తనికీ బృందం అనగా సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బాల భాస్కర్ వ్యవసాయాధికారి జి.మోహన్ వారు తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మొత్తం మూడు షాపులలో 10 బీటీ పత్తి రకాలలో ప్రభుత్వం నిచేదించ బడిన హెర్బిసైడ్ ట్రేట్ కి సంబంధించిన టెస్ట్‌ని నిర్వహించారు.. ఈ పరీక్ష లో నెగిటివ్ రిజల్ట్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు మార్కాపురం డి.బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులకు అమ్మకాల సమయంలో రసీదులు ఇవ్వాలని, రిజిస్టర్ లు ఎప్పటి కప్పుడు రాయాలని, స్టాక్ వివరాలు, ధరల వివరాలు కూడా అందుబాటులో ఉంచాలని డీలర్లనును హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ హరిహర క్షేత్రం 19వ వార్షికోత్సవ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 10)**

నేటి నుంచి రెండు రోజుల పాటు శ్రీ హరిహర క్షేత్రం 19వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, ఆలయ ధర్మ కర్తలు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ హరిహర క్షేత్రం ప్రతిష్ఠించి 18 సంవత్సరాలు పూర్తి చేసుకొని పంతోమ్మిదవ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన ఆధ్వర్యంలో ఏప్రిల్ 11వ తేదీ సాయంత్రం 6 నుంచి 12 వ తేదీ వరకు శ్రీ హరిహర క్షేత్రం 19 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆలయాల ఆస్థాన పండితులు,రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన వేద పండితులు పాల్గొంటారని శిద్దా రాఘవరావు తెలిపారు. శ్రీ హరిహర క్షేత్రంలో రెండు రోజులపాటు జరిగే హెూమాలు, విశేష పూజా కార్యక్రమాలు, అయ్యప్పస్వామి మహా పడి భజన,మహా పూర్ణాహుతి, నగరోత్సవం, శాంతి కల్యాణంలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని శిద్దా రాఘవరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## బాండెడ్ లేబర్ వ్యవస్థ నిర్మూలన పై దృష్టి సారించాలి

లేబర్ ను గుర్తించి విముక్తి కల్పించేలా పనిచేయాలని, అలాగే వెట్టి చాకిరి నుండి విముక్తి కాబడిన వారికి పునరావాసం కల్పించడంలో సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తొలుత ఐజెఎం ప్రతినిధి ప్రియాంక బాండెడ్ లేబర్ సిస్టం రద్దు యాక్ట్ 1976 పై సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అన్ని శాఖల అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఈ-శ్రమ్ పోర్టల్ లో ప్లాట్ ఫాం కార్మికులను, గిగ్ కార్మికుల్ని సమీకరణ, పేర్ల నమోదు అవగాహనకు కార్మిక శాఖ రూపొందించిన వాల్ స్టిక్కర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లు దృష్టి సారించాలి


జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, క్షేత్ర స్థాయిలో పరిష్కారం కోసం వచ్చిన రెవెన్యూ సమస్యల వివరాలను, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామాల వారీగా మండల యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలని జిల్లా కలెక్టర్, తహసిల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో, పిజిఆర్ఎస్‌లో వచ్చిన రెవెన్యు అంశాలకు సంబంధించిన ఆర్జీల పరిష్కారానికి తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ సదస్సులు, పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఆ సమస్యను పరిశీలించి, పిటిషనదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి మీ సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించాలని తెలిపారు. సమస్య పరిష్కారం వీలుకాని పక్షంలో ఏ కారణం చేత పరిష్కారం వీలు కాదో సంబంధిత లబ్దిదారునికి స్పష్టంగా తెలియ చేయాలన్నారు. అంతేగాక సమస్య పరిష్కారం సకాలంలో చూపాలని సూచించారు. రెగ్యులరైజేషన్ స్కీం 2025 ప్రక్రియపై తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఉన్న రెవెన్యూ సమస్యల వివరాలను సంబంధిత తహసిల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ ఆడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మిప్రసన్న, జిల్లాలోని అన్ని మండల తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.





## ఐ-టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వైసీపీ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 10)**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి భార్య భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చౌడయ్యని కలిసి ఫిర్యాదు చేశారు. వైసీపీ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి. ఆయనతో పాటు ఫిర్యాదు చేసిన వారిలో సర్పంచ్ అరుణ బాయి, వైస్ ఎంపీపీ మందుల ఆది శేషు, సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాములు నాయక్, జెడ్పి కోఆప్షన్ సయ్యద్ సాబిర్ బాషా, మండల కోఆప్షన్ సాదిక్, మాజీ ఎంపీపీ మూడమంచు బాల గురవయ్య, ఒంగోలు సుబ్బారెడ్డి, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నర్రెడ్డి వెంకటరెడ్డి, సయ్యద్ జబీఉల్లా, కందూరి గురు, కామిశెట్టి వెంకటేశ్వర్లు, రాంబాబు, మండల వైసీపీ నాయకులు ఉన్నారు.



# వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలి

## తీగలేరు కాలవను పుల్లలచెరువు, చిన్న కండ్లేరు రిజర్వాయర్ వరకు పొడిగించాలని పోస్ట్ కార్డు ఉద్యమం

## రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్







(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఏప్రిల్ 10)

వెలుగొండ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి, వెంటనే పూర్తి చేసి, తీగలేరు కాలువను పుల్లలచెరువు చిన్న కండ్లేరు రిజర్వాయర్ వరకు పొడిగించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పుల్లలచెరువు బస్టాండ్ సెంటర్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని అత్యంత వెనుకబడిన ప్రాంతం పుల్లలచెరువుకు, పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో గల తీగలేరు కాలవను పుల్లలచెరువులో ఉన్న చిన్న కండ్లేరు చెరువు వరకు విస్తరించి, నిధులు విడుదల చేసి పనులు చేపట్టాలని, సాగు, తాగునీరు కోసం, కరువు కోరలు నుండి మండల ప్రజలను విముక్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతులంతా కలిసి ప్రభుత్వానికి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. సీపీఐ మండల కార్యదర్శి జి.గురునాధం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కెవివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో పుల్లలచెరువు మండలం అధికారంలో ఉన్న పార్టీలు పట్టించుకోకపోవడంతో, ఇటు తాగు, సాగునీరు లేక పూర్తిగా వెనుకబడి పోయిందన్నారు. ప్రజలు దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్టు కోసం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నేత, మాజీ ఎమ్మెల్యే పూల సుబ్బయ్య నాయకత్వాన ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. ఇటీవల కాలంలో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న సందర్భంలో చివరి ప్రాంతమైన పుల్లలచెరువు మండలానికి నీళ్లు రావు అని ప్రజల్లో అభిప్రాయం వస్తుందని అన్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని వెళ్లకుండా ప్రాజెక్టు నుంచి వస్తున్న టి5 ఛానల్ యర్రగొండ పాలెం వరకు వచ్చి ఆగిపోయిన నేపథ్యంలో దానిని పుల్లలచెరువు మండలం చిన్న కండ్లేరు (కొత్తచెరువు) వరకు పొడిగించాలని అనేక ఆందోళనలు జరిగాయని అన్నారు. 2016లో టీడీపీ అధికారంలో ఉంది. ఆనాడు యర్రగొండపాలెం ఎమ్మెల్యేగా ఉన్న పాలపర్తి డేవిడ్ రా జు ఈ అంశాన్ని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లాడు. ఈ అంశంపై సీఎం చంద్రబాబుతో చర్చించి, టి5 ఛానల్ కు అవసరమైన సర్వే జరపటానికి వీలుగా కొంత నిధులు మంజూరు చేశారని అన్నారు. గత ఐదేళ్లు వైసిపి అధికారంలో ఉన్నా ఈ అంశాన్ని పట్టించుకున్న నాధుడు లేడని ఆయన విమర్శించారు. పరిపాలన చేస్తున్న సీఎం చంద్రబాబు ఇటీవల మార్కాపురం వచ్చిన సందర్భంలో వినతిపత్రం అందజేశామని తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు టీ5 ఛానల్ కు అవసరమైన నిధులను సేకరించి పూర్తి చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు. రైతులు ఉద్యమించి సాధించుకోకపోతే పూర్తిగా ఎడారిగా మారి ప్రమాదం ఉందన్నారు. వెయ్యి అడుగులేసినా ఈ ప్రాంతంలో నీరు పడకపోవడం గమనించాలని కోరారు. బొప్పాయి, నిమ్మ, బత్తాయి,అరటి, వాణిజ్య పంటలు ,పంటలు వేసిన నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి, ఏ పంటలు వేయాలన్న నీళ్ల లేక రైతన్నలు అయోమయంలో పడే పరిస్థితి ఉందన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు టీవీ5 కాల్వతోనే అభివృద్ధి చెందుతుంది అన్నారు. సాధించేవరకు ఉద్యమాల ఆపమని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు నియోజకవర్గ రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు టీసిహెచ్ చెన్నయ్య, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బాణాల రామయ్య, మండల టిడిపి కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, సర్పంచి బడిపాటి ఓబులేసు, ఎంపీటీసీ రాధాకృష్ణ, మండల ప్రాదేశిక ఉపాధ్యక్షులు లింగంగుంట్ల రాములు, రైతు నాయకులు కొర్లకుంట జానకి రఘు, పసుపులేటి వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి నాయకులు గుంటూరు శ్రీనివాసచారి, రైతు నాయకులు పారా వెంకట నారాయణ, మేడికొండ బసవయ్య, పిన్నేబోయిన వెంకటేశ్వర్లు, తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఐటిడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై కేసు నమోదు చేయాలి

## పోలీసులకు ఫిర్యాదు చేసిన వైసీపీ నేతలు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 10)



పెద్దారవీడు పోలీస్ స్టేషన్లో వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎస్ఐ అనిల్ కుమార్ కు గురువారం ఐటిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కిరణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. మహిళలను గౌరవిస్తామని చెప్తున్న కూటమి నాయకుల వారి కార్యకర్తలే మహిళలను అగౌరవపరిచి మాట్లాడుతుంటే ఏం చేస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం కిరణ్ అనే వ్యక్తిని పెంచి పోషించింది అని చెప్పడానికి ఇదొక నిదర్శనమన్నారు. టీడీపీ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉండటంతోనే అతడు మరింతగా బరితెగింపులకు దిగాడన్నారు. మహిళల పై అత్యంత దుర్మార్గమైన వ్యాఖ్యలు చేసే స్థాయికి అతడు దిగజారిపోయాడన్నారు. కిరణ్ వెనుక ఎవరున్నారో లోతుగా దర్యాప్తు జరిపి బాధ్యుల పై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోకపోతే ప్రకాశం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని తెలిపారు.

# సీఎం రిలీఫ్ చెక్కు పంపిణీ చేసిన మంత్రి స్వామి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 10)

టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం పొన్నలూరు గ్రామానికి చెందిన తాటిపర్తి అబ్రహాంకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మంద ప్రసాద్ ,గంధం నరసయ్య, ఎండ్లూరి ఆదాము, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాల ఆర్థిక, జీవనోపాధిల నివేదికలు తయారు చేయాలి

## డీఆర్‌డీఏ వెలుగు పీడీ టి నారాయణ

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 10)



రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి ఆదేశాలను అనుగుణంగా స్వయం సహాయక సంఘ సభ్యులకు 2025-26 వార్షికానికి ఆర్థిక , జీవనోపాదుల ప్రణాళికలను సక్రమంగా తయారు చేయాలని జిల్లా డిఆర్డిడి ఏ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ టి నారాయణ, కొండపి మండల వెలుగు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. కొండేపి మండల డిఆర్‌డిఏ, వెలుగు కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించి మండలంలో పనిచేస్తున్న సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న ఆర్థిక జీవనోపాధి ప్రణాళికల తయారు పట్ల సీసీల, గ్రామ సంఘాల వారీగా పురోగతిని పై పరిశీలించి ఈ యొక్క కార్యక్రమమలో తప్పులు దొర్లకుండా సక్రమమైన నివేదికలు తయారు చేసి త్వరితగతిన ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1533 గ్రామ సంఘాలు, 45 561 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయని, వీరికి సంబంధించి ప్రతి కుటుంబానికి ఈ ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని, ఇప్పటికే ఈ రోజు నాటికి జిల్లాలో 70% వరకు జిల్లాలో ప్రణాళికలు తయారు చేయడం పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలో పనిచేస్తున్న వీవోఏల పనితీరుని మెరుగుపరచుకొని ప్రభుత్వ సేవలను వారి పరిధిలో ఉన్న స్వయం సహాయక సంఘ సభ్యులకు పారదర్శకతతో సక్రమంగా అందించే విధంగా పనిచేయాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమం నిమిత్తం ఎంపిక చేసిన ఎన్యుమరేటర్స్ కూడా వారికి కేటాయించిన 50నుండి 60 కుటుంబాలను సందర్శించి ఈ కార్యక్రమం పట్ల పూర్తి అవగాహన కల్పించి నివేదికలు తయారు చేయాలని సూచించారు. అంతేగాక మన శాఖ ద్వారా జరుగుతున్న ఇతర కాంపోనెంట్లు అయిన సంస్థాగత నిర్మాణం ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు ఇస్తున్నటువంటి రుణాలు సిఐఎఫ్ స్త్రీ నిధి, ఉన్నతి రుణాలను అవసరమైనటువంటి సభ్యులకు అందించి అంతే నిబద్ధతతో రికవరీలు చేసే విధంగా సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బి.గోపీనాథ్, సీసీలు డి మల్లికార్జున, కే రామానుజులు, కే రమణమ్మ, అకౌంటెంట్ కోటీశ్వరీ పాల్గొన్నారు.

# మానవత నూతన భవనానికి దాతృత్వం పెయింట్స్ కొనుగోలు నిమిత్తం

## ముందుకు వచ్చిన దాతలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 10)



మానవత నూతన బిల్డింగ్, పెయింట్స్ నిమిత్తం సురేష్ పెయింట్స్ వారిని ఎంత ఖర్చవుతుందని అడగగా పెయింట్స్ కొనుగోలుకు మొత్తము రెండు లక్షల 50 వేల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. పెయింట్ లేబర్ వర్క్ చేయడానికి ఎంత ఖర్చు అవుతుందని పెయింటర్ వీరేంద్ర అడగగా దాదాపు లక్ష యాభై వేల రూపాయలు ఖర్చు అవుతుందని తెలియపరిచారు. వీరేంద్ర తన యొక్క దాతృత్వాన్ని చాటుకుంటు మానవత బిల్డింగ్ మొత్తం పెయింట్ వర్క్‌ను ఉచితంగా చేయడానికి సిద్ధపడ్డారు. అదేవిధంగా సురేష్ పెయింట్స్ అధినేత కొత్తూరి వెంకట సురేష్ బిల్డింగ్ మొత్తానికి అయ్యే పెయింట్ కొనుగోలుకు రూ.2,50,000లకు గాను రూ.1,25,000 ఇస్తానని తెలిపారన్నారు. అదే విధంగా కల్లం వెంకట సుబ్బారెడ్డి బావమరిది మరో రూ.25,000, మానవత కమిటీ, పొదిలి శాఖ నుంచి రూ.1,00,000లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొత్తూరి వెంకట సురేష్, వీరేంద్రలకు మానవతా కమిటీ చైర్మన్ మువ్వల పార్థసారధి, డైరెక్టర్ కాటూరి పెద్దబాబు, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, జిల్లా కన్వీనర్ ఎలమంద రెడ్డి, జాయింట్ సెక్రెటరీ సుమంత్ అభినందనలు తెలిపారు.

# నెల్లూరు ఎస్పీకి అస్వస్థత

## హుటా హుటేనా తరలించిన పోలీస్ సిబ్బంది

## కిమ్స్ హాస్పిటల్‌లో వైద్య పర్యవేక్షణ

## ఆసుపత్రి వైద్య పర్యవేక్షణలోఎస్పీకి చికిత్స

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 10)



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న కృష్ణకాంతకు గురువారం అకస్మాత్తుగా అతని క్యాంపు కార్యాలయంలో విధులు నిర్వహిస్తుండడంతో తీవ్ర అస్వస్థకు గురికావడంతో ఆయనను హుటాహుటిన కిమ్స్ ఆస్పత్రికి ఆసుపత్రికి పోలీస్ అధికారులు తరలించారు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్య అధికారులు తెలిపారు. ఆయన కిమ్స్ వైద్యుల డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు.

# విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 10)

మండలంలోని కుంట గ్రామంలో వున్న సీడ్స్ లైసెన్సు ఉన్న అన్ని దుకాణాలను తనిఖీ చేశారు. వ్యవసాయ కమిషనర్ కార్యాలయం, గుంటూరు నందు విధులు నిర్వహిస్తున్న బాల భాస్కర్, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారి వారి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా విత్తన డీలర్లు కల్తీ విత్తనములు అమ్మినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం, లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు డి బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి కె బుజ్జి బాయి, మార్కాపురం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# కరేడు, ఉలవపాడు సెక్టార్‌లలో పోషణ పక్వాడ అవగాహన కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 10)

ఉలవపాడు ప్రాజెక్టు ఉలవపాడు మండల పరిధిలోని కరేడు సెక్టార్ ఇందిరానగర్ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ టి అరుణ ఆదేశాల మేరకు గురువారం సెక్టార్ సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి పర్యవేక్షణలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆహార వైవిధ్యం, కేవలం తల్లిపాలు ఇవ్వడం, అనుబంధ పోషకాహార పద్ధతులపై గర్భవతులు, బాలింతలకు వ్యక్తిగత కౌన్సిలింగ్, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ఉలవపాడు1లో కూడా ఈ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరేడు సెక్టర్ సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి, ఉలవపాడు సెక్టార్ సూపర్వైజర్ కె అంజమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 10)

పోషణ పక్వాడలో భాగంగా మూడో రోజు అనుమిక్ మదర్స్, సామ్ మ్యామ్ పిల్లలను గుర్తించి హై రిస్క్ ప్రెగ్నెంట్లను గుర్తించి వారు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం గురించి సిడిపిఓ సరోజినీ అవగాహన కల్పించారు. వెయ్యి రోజుల సంరక్షణ గురించి తెలియజేస్తూ మూడేళ్ల లోపు పిల్లలలో మెదడు 85% అభివృద్ధి చెందుతుందని, ఆ వయసులోనే వారికి ఉన్న లోపాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోషణ డిజిటల్ ట్రాకింగ్ గురించి గర్భిణులకు, బాలింతలకు తెలిపారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సుమతి, అంగన్వాడీ కార్యకర్తలు మనోరంజితం, స్రవంతి,చెంచులక్ష్మి దేవి, తిరుపోలమ్మ, రహమత్ బి, శేషమ్మ, గ్రామస్తులు, ఏఎన్ఎం శైలజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

## మానసిక వికాసానికి, శారీరక ధృఢత్వానికి క్రీడలే కీలకం

## అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమ సమాజ స్థాపనకు, దేశ ప్రగతికి తమ వంతు పాత్ర పోషించాలి

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 10)**

ఈ నెల 14 తేదీన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా భీమ్ సేవా సమితి, భీమ్ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు, మంగమూరు రోడ్డులో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 3 తేది నుండి 13 వరకు జరుగుతున్న క్రికెట్ పోటీల కప్ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని ట్రోఫీలను ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్‌లో 40 జట్లు పాల్గొన్నాయి. ముందుగా గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆ మహనీయుని చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు జిల్లా ఎస్పీ క్రికెట్ ఆడారు. అత్యుత్తమ క్రీడాస్ఫూర్తితో, తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధావి, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడనని కొనియాడారు. ఆయన అణగారిన బలహీన వర్గాల అభ్యుదయం కోసం, కుల నిర్మూలన కోసం ఎంతగానో పాటుపడ్డారని, దళితుల, గిరిజనులు, బహుజనులు సామాజిక హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని, ఆయన సేవలు నేటి తరాల వారికి ఆదర్శమని, ఆయన స్ఫూర్తిని, త్యాగనిరతిని, నేటి తరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమ సమాజ స్థాపనకు, దేశ ప్రగతికి తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందన్నారు. ఆటల్లో పాల్గొనే క్రీడాకారులు తమ గెలుపు ఓటములను సమానంగా చూడాలని జిల్లా ఎస్పీ గారు అన్నారు. నేటి యువత క్రికెట్ అంటే అది కేవలం క్రీడ మాత్రమే కాదని గ్రహించాలని, జట్టును స్ఫూర్తిమంతంగా నాయకత్వ లక్షణాలతో నడిపించడానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, పోరాట పటిమ వంటి వాటిని పెంపొందించుకోవడానికి ఇది సహకరిస్తుందన్నారు. శారీరక, మానసిక ధారుఢ్యానికి క్రీడలు కూడా దోహదపడతాయన్నారు. క్రమం తప్పకుండా ఆడే క్రీడలు యువతను క్రమశిక్షణతో ఉండడానికి, జట్టు స్ఫూర్తిని అలవర్చుకోవడానికి సహాయపడతాయన్నారు. ప్రతి జట్టు క్రీడా నియమాలను పాటిస్తూ మంచి ప్రదర్శన కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా ఎస్ఐ అనిత, దాసరి కోటేశ్వరరావు, యం ఆదినారాయణ, షిర్డీ సాయి బాబా స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించాలి





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 10)**

మండలంలోని పైరెడ్డిపాలెం గ్రామంలో గురువారం అంగనవాడి కేంద్రంలో రెండో రోజు పోషణ పక్వాడ కార్యక్రమం పై పిల్లల తల్లిలకు అవగాహన కల్పించారు. అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ పోషకారా లోపాన్ని ఎదుర్కోవటం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పోషణ్ అభియాన్ చొరవ కింద మహిళా, శిశువు అభివృద్ధికి నాలుగు కీలక అంశాలపై దృష్టి కేంద్రీకరించబడింది. జీవితంలోని కీలకమైన మొదటి 1000, కమ్యూనిటీ బెస్ట్ మేనేజ్మెంట్ ఆఫ్ అక్యూట్ మాల్ న్యూట్రిషన్ (సీఎంఏఎం) విధానం ద్వారా పోషకాహార లోపాన్ని నిర్వహించడం ద్వారా పోషణ్ ట్రాకర్ యొక్క లబ్ధిదారుల మాడ్యూల్ ను ప్రాచుర్యం పొందటం కూడా దీని యొక్క లక్ష్యం. ఈ కాలంలో పిల్లల పెరుగుదల, అభివృద్ధికి చాలా కీలకం పోషణ్ పక్వాడ మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది తల్లి పోషకాహారం. ఇది ప్రత్యేకంగా తల్లి పాలు ఇవ్వడం, అనుబంధ దాన వంటి పద్ధతులు కూడా ప్రోత్సహిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యుడబ్ల్యులు రంగ లక్ష్మి, జీ సత్యవతి, ఏ డబ్ల్యుహెచ్‌లు అనిత, శివ పార్వతి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదవులందరూ ఐక్యంగా నిలబడాలి

## నూతన అధ్యక్షుడిగా ఎంపికైన గుమ్మ గంగరాజు యాదవ్



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 10)**

కంభంలో శ్రీ కాటమరాజు స్వామి ఆలయం నూతన కమిటీ సమావేశంలో పదవీ స్వీకరణ చేసిన అధ్యక్షుడు గుమ్మా గంగరాజు యాదవ్‌ను,గౌరవాధ్యక్షుడు పల్లెబోయిన వెంకటరాజు యాదవ్‌ను, ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యాదవ మహా సంఘం అధ్యక్షుడు మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు కేతం శ్రీనివాస్ యాదవ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు యాదవ్ నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా ఎంపికైన గుమ్మ గంగరాజు యాదవ్ మాట్లాడుతూ మార్కాపురం డివిజన్లోని యాదవులందరూ ఐక్యంగా నిలబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యాదవులు అందరి మద్దతు క్రోడీకరించి యాదవుల ఏకైక దేవాలయమైన శ్రీ కాటంరాజు గంగాభవాని దేవతల దేవాలయాన్ని రాష్ట్రంలోనే తలమానికంగా నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఆలయ అభివృద్ధిని కాంక్షిస్తూ ఒక్కొక్కరు 50 వేల రూపాయలు చొప్పున 25 మంది శాశ్వత చందాదారులుగా పేర్లు నమోదు చేసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండి రాజగోపాల్, డాక్టర్ కృష్ణమూర్తి ,రాజు, ఎర్రయ్య, రాజశేఖర్ ,బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, రియల్, అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, నాగం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 10)**

మాచర్ల పట్టణంలో రింగ్ రోడ్డు దగ్గర, గురువారం ఉదయం 6 గంటలకు, పొలం పనికి వెళ్తున్న షేక్ ఖాదర్ బి (55) రోడ్డు దాటే క్రమంలో అటుగా వెళుతున్న టాటా మ్యాక్సీ ఢీకొనగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె మృతుదేహాన్ని మాచర్ల గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మాచర్ల పట్టణ ఎస్ఐ సంధ్యారాణి టాటా మ్యాక్సీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# శవ రాజకీయాలు ఇకనైనా మానుకో జగన్

## ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా బుద్ధి రాలేదా

## యాగంటి మల్లికార్జునరావు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 10)**

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శవరాజకీయాలు ఇకనైనా మానుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు సూచించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ జగన్ ఒక సామాన్య ఎమ్మెల్యే మాత్రమేనని అయినా కానీ కూటమి ప్రభుత్వం జెట్ క్యాటగిరి కేటాయించిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో వ్యక్తిగత కారణాల వల్ల కుటుంబ కలహాల వల్ల జరిగిన హత్య ను, రాజకీయ రంగు పులిమి రాజకీయ లబ్ధి కోసం అక్కడకు వెళ్లి రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడుతున్న పోలీసులను దూషించడం హేయమన్నారు. రాప్తాడులో వైసీపీ కార్యకర్తలు పోలీసు వారిపై దాడి చేసి నానా రభస చేసి శాంతి, భద్రతలకు విఘాతం కల్పించారన్నారు. పోలీసులు తప్పు చేశారని, వారిని బట్టలూడదీసి కొడతాననడంపై యాగంటి తీవ్రంగా ఖండించారు. నైతిక విలువలను మరచి మాట్లాడటం బెదిరించడం సరైన పద్ధతి కాదు జగన్ అని హితవు పలికారు. 2024 ఎలక్షన్లో ఉద్యోగస్తులు, ప్రజలు కలిసి వైసీపీ బట్టలూడదీసి మరి కొట్టి 11 సీట్లకే పరిమితం చేసినా ఇంకా సిగ్గు రాలేదన్నారు. ఇప్పటికైనా జగన్ తన పద్ధతి మార్చుకొని రాజకీయం రాజకీయం లాగా చేస్తే బాగుంటదన్నారు. గతంలో చంద్రబాబు, లోకేష్ పాదయాత్రలో కనీసం స్టూల్ వేసుకొని కూర్చొని మాట్లాడడానికి కూడా అవకాశం కల్పించలేదన్నారు. ఇదే పోలీసు వ్యవస్థ అడ్డుపెట్టుకొని గత ఐదేళ్లలో కక్ష సాధింపు చర్యలు చేయలేదా?పోలీసు వారికి ఇష్టం లేకున్నా బలవంతంగా వారితో చట్ట వ్యతిరేకంగా ప్రతి పక్ష పార్టీ నాయకులు మీద దాడులు చేయించి తప్పుడు కేసులు పెట్టించింది నీవు కాదా జగన్. ప్రతిపక్ష నాయకుల్ని వేధించిన ఘనత నీదే కదా జగన్ అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్ బుద్ధి మార్చుకొని ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తే బాగుంటుందన్నారు.

# భీమవరం పంచాయతీ కార్యాలయంలో భూ సమస్యలపై రెవెన్యూ గ్రామసభ

## నాలుగు అర్జీల స్వీకరణ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 10)**


మండల పరిధిలోని భీమవరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు తహసిల్దార్ టి శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంగళవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సర్వేలు ఆన్లైన్లో భూ విస్తరణలో తప్పులు ఉన్న, సర్వే నెంబర్లు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోయినా, పాస్ బుక్‌లో పాత లబ్ధిదారుల పేర్లు ఉండి కొత్త వాళ్ల పేర్లు నమోదు కాకపోయినా భూమికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే ఈ గ్రామసభలో అర్జీలు పెట్టుకోవచ్చని ఆయన తెలియజేశారు. తద్వారా నాలుగు అర్జీలు స్వీకరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య, సచివాలయం వీఆర్వో పేరయ్య, వీఆర్వో శిల్ప, నీటి సంఘాల అధ్యక్షులు జె రవి, గ్రామ టిడిపి నాయకులు చలపతిరావు, సచివాలయ సిబ్బంది, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 16న కనిగిరిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ, ఎమ్మెల్యేలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 10)**

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తుది శ్వాస వరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాజీలేని పోరాటాలను కొనసాగించి రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ కనిగిరి పట్టణంలో నిర్వహించినట్లు ఆర్యవైశ్య అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండు రాకేష్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాలతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీ, జిల్లా అధికారులను కలిసి స్వయంగా ఆహ్వానించినట్లు వారు తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్క నెలలో ఒక్కొక్క జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా మొదటగా ఆ మహనీయుడు జన్మించిన నాటి నెల్లూరు జిల్లా నేటి ప్రకాశం జిల్లాలో ఉన్న కనిగిరి ప్రాంతంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని వారన్నారు. నాడు తమిళనాడు రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని మద్రాస్ నగరంలో 56 రోజుల పాటు నిర్విరామంగా ఆమరణ దీక్ష ఫలితమే నాడు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా జరుగుతున్న అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలకు జిల్లాలోని ఆర్యవైశ్యుల తో పాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పార్టీలకు, వర్గాలకు రహితంగా పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దుండు రాకేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణలు కోరారు.





# 'పల్లెకు పోదాం'లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి



### సర్వేరెడ్డిపాలెంలో నిర్వహణ
### ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్న కల్యాణ్ చక్రవర్తి
### అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 10)

భారతీయ జనతా పార్టీ ఏపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి పల్లెకు పోదాం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు మండలంలోని సర్వేరెడ్డి పాలెంలో పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులతో కలిసి గురువారం పర్యటించారు. బీజేపీ కార్యకర్తలతో కలిసి సర్వే రెడ్డి పాలెంలోని ఆలయాలను, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. కల్యాణ్ చక్రవర్తి. అక్కడి వారితో మాట్లాడారు. అనంతరం స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఆలయ ప్రాంగణం, రోడ్లు శుభ్రం చేశారు. అనంతరం చెరువును సందర్శించి పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామంలో బీజేపీ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించిన ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామ ప్రజలతో ముచ్చటించిన కల్యాణ్ చక్రవర్తి ప్రజలకు అందుతున్న వివిధ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పంచాయతీ కార్యాలయాలను సందర్శించి అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీజేపీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లిన ఆయన వారితో మాట్లాడి అక్కడి పరిస్థితుల గురించి, గ్రామంలో ఉన్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. బూతు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి తదుపరి కార్యచరణ గురించి చర్చించారు. గురువారం సాయంత్రం రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన కల్యాణ్ చక్రవర్తి ప్రజలతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిష్కారాలు చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్ చక్రవర్తితో పాటు గ్రామనాయకులు పుచ్చకాయల సుబ్బారావు, మక్కెన శ్రీనివాసులు, మక్కెన వెంకట్రావు, పుచ్చకాయల శ్రీనివాసులు, ముప్పా సుధాకర్ రావు, మందపల్లి వెంకటేశ్వర్లు, అప్పనబోయిన విష్ణుమూర్తి, దాదాపు 350 మంది కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రమేష్‌రెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు సంతాప సభ




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 10)

ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ ఉడత రామకృష్ణ అదేశాల మేరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ ఫౌండర్, రాష్ట్ర నాయకులు, స్ప్రెడ్ న్యూస్ ఎడిటర్ రమేష్‌రెడ్డి, యూనియన్ వైస్ ప్రెసిడెంట్, సదా మీకోసం దిన పత్రిక కావలి రిపోర్టర్ ఆవుల వెంకటేశ్వర్లకు గురువారం స్థానిక కలెక్టరేట్ ఎదురుగా ఉన్న నెల్లూరు ప్రెస్ క్లబ్‌లో సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమాచార, పౌర సంబంధాల శాఖ నెల్లూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ సదారావు పాల్గొని మాట్లాడుతూ రమేష్ రెడ్డి చాలా మంచి వ్యక్తి అని, మా కార్యాలయానికి ఎప్పుడూ వచ్చిన అందరితో కలసిమెలసి సంతోషంగా ఉండేవారని తెలిపారు. స్థానిక పత్రికలవారికి అన్ని విధాలా సహాయ సహకారాన్ని అందించేవారని కొనియాడారు. ఆవుల వెంకటేశ్వర్లు చాలా సీనియర్ రిపోర్టర్ అని తెలిపారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వం తరపున వారికి వచ్చే అన్ని సంక్షేమాలను అందించే వరకు సహకారాన్ని అందించనున్నట్లు చెప్పారు. మరొక అతిథి ఏపియూడబ్ల్యూజే జిల్లా ఎలక్ట్రానిక్ మిడియా జిల్లా అధ్యక్షులు తిరుమల శెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ యూనియన్ తరుపున వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంతాప సభ కార్యక్రమానికి ఆర్ పి ఐ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు షైక్ మాబు , వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు , ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్, కృష్ణపట్నం పోర్టు మీడియా మేనేజర్ బొనిగి శీనయ్య, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ గౌరవ సలహాదారులు జి ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టుపల్లి శివకుమార్ , కోశాధికారి మాటేటి రత్నప్రసాద్, ఏపిఈఆర్ యూ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి రావూరి రమేష్, ఏపియూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి గడ్డం హనోక్, ఏపీఈజేయు నాయకులు పిగిలం నాగేంద్ర, వరప్రసాద్, ఉదయ్ కుమార్ రెడ్డి ,ఉదయ్ కుమార్, పిగిలం చక్రధర్, సింహపురిటుడే సంపాదకులు గౌస్ బాషా బహుజన భేరి సంపాదకులు ప్రతాప్ , సింహపురి వాయిస్ సంపాదకులు హుమయున్, నమేస్తే నెల్లూరు ఎడిటర్ జడ్డయ్య , ఆవుల వెంకటేశ్వర్లు కుమారులు నితీష్, ప్రెస్ క్లబ్ ఇంచార్జ్ ఆరవ సుధాకర్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి అస్వస్థత అపోలో ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో గిరిధర్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 10)

నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి అనారోగ్య కారణాలవల్ల అస్వస్థత ఏర్పడడంతో ఆయన గురువారం నెల్లూరు అపోలో ఆసుపత్రిలో చేరారు. ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నప్పటికీ ఆయన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. కాగా తమ నాయకుడు అపోలో ఆసుపత్రిలో ఉండటంతో కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనప్పటికీ గిరిధర్ రెడ్డి ఇటీవల గత 50 రోజులుగా నెల్లూరు రూరల్ మండలంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన ఆరోగ్య పరిస్థితి కాస్త క్షీణిస్తుందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా ఆయన క్షేమంగా తిరిగి ఇంటికి వచ్చి మళ్లీ నియోజకవర్గ పర్యటన చేపట్టాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.



# సమాజంలో అట్టడుగున ఉన్నవారి సమస్యలను పరిష్కరించాలి

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 10)

సమాజంలో అట్టడుగున ఉన్న వారి సమస్యలు పరిష్కరించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌లతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు 6,400 వినతలు అందాయన్నారు. ఇందులో 2, 582 వినతులు ప్రతి బుధవారం తాము నిర్వహించే ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చినవని వివరించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో నోరులేని గిరిజనులు అనేకమంది ఉన్నారని వారిలో అర్హతలు ఉండి కూడా పెన్షన్లు, ఇళ్ళు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందటం లేదన్నారు. వారికి సత్వరమే ఆధార్ కార్డులు అందించి తద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారుగిరిజనుల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలలో రెవిన్యూకి సంబంధించిన భూ సమస్యలే అధికంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేకంగా సమావేశమైనందుకు వారికి తమ ధన్యవాదాలన్నారు. భూ సంబంధ సమస్యలను త్వరలోనే పరిష్కరించి అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ తగువిధంగా శిక్షిస్తామన్నారు. ప్రతివారం మండల స్థాయిలో పి జి ఆర్ ఎస్ అర్జీలపై ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు.

### సమస్యల పరిష్కారానికి తహసిల్దార్లకు జిల్లా కలెక్టర్ ఆనంద్ దిశానిర్దేశం

జిల్లా కలెక్టర్ రెవిన్యూ సమస్యలను అర్జీల వారీగా పరిశీలించి సంబంధిత తహసిల్దార్లకు తగు ఆదేశాలు జారీజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ నిర్దిష్ట సమయంలోగా అర్జీలను పరిష్కరించాలని తహసిల్దార్లకు దిశా నిర్దేశం చేశారు. భూ సంబంధ సమస్యలను ఆంధ్రప్రదేశ్ ఎన్క్రోచ్మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని, కోర్టు కేసులను గమనంలోకి తీసుకొని నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. అనాథరైజ్డ్ లే అవుట్ల విషయంలో నుడాకి తెలియజేసి తదనగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ స్థలాలను ఆక్రమించుకొని లేఅవుట్లు వేసి ఉంటే వాటిని గుర్తించి తదనగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు చేసిన వెంటనే అవసరాన్ని బట్టి నరేగా జాబ్ కార్డులు కూడా మంజూరు చేయాలన్నారు. అలాగే ఎన్టీఆర్ వైద్య సేవ కార్డుల మంజూరుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు గ్యాస్ కనెక్షన్ లేని గిరిజనులకు వాటిని అందించే ఏర్పాట్లు చేయాలని అప్పుడే దీపం 2 పథకం వర్తిస్తుందని వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఉదయ్ భాస్కర్, ఆర్డీఓ అనూష, జెడ్పి సిఈఓ విద్యా రమ, డియంహెచ్ఓ సుజాత, సమగ్ర శిక్ష ఎపిఓ వెంకట సుబ్బయ్య, డిపిఓ శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగా భవాని, సర్వేపల్లి నియోజకవర్గంలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మద్దాలి బాబులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 10)

కందుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు మద్దాలి రామకృష్ణ తండ్రి బాబులు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్స పొంది చందానగర్‌లోని వారి నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం సాయంత్రం రామకృష్ణ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# వైఎస్ భారతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఏప్రిల్ 10)

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సతీమణి భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐడీటీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సంపత్ కుమార్‌కి వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాస్ రెడ్డి సతీమణి ఉడుముల అరుణమ్మ, నియోజకవర్గ వాలంటీర్ విభాగం అధ్యక్ష్యులు వాసు, పుల్లచెరువు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంగుంట్ల ప్రసాద్, సచివాలయ కన్వీనర్లు నీలం దానియేలు, సిద్దెల సుబ్బమ్మ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కుడుముల కాశయ్య, వార్డ్ మెంబర్ లింగంగుంట్ల మరియదాసు , కాసా హనుమంతురావు, నాసరయ్య, విజయ్, అంజి నాయక్, నరసింహ నాయక్, లక్ష్మా నాయక్, శ్రీను, జానకి రామయ్య, రామాంజిరెడ్డి, చెన్నకేశవులు, వేముల అంజయ్య, వైసీపీ అభిమానులు, కార్యకర్తలు ఎస్ఐకి ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

# తోట చంద్రయ్య కేసులో సిఐడి దర్యాప్తు వేగవంతం చేయాలి

## మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 10)

మాచర్ల నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై చోటు చేసుకున్న దౌర్జన్యాలు, దాడులపై సమగ్ర పోలీసు విచారణ చేసి, నిందితులను అరెస్టు చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఏపీ డిజిపి హరీష్ కుమార్ గుప్తాను మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. టిడిపి కార్యకర్త తోట చంద్రయ్య హత్య కేసుపై సిఐడి చేస్తున్న దర్యాప్తును వేగవంతం చేసి, త్వరితగతిన నిందితులకు శిక్షపడేలా చేయాలని కోరారు. అలాగే పిన్నెల్లి సోదర్లు గడిచిన ఐదేళ్లలో అనేక సంఘవిద్రోహ చర్యలకు పాల్పడ్డారని, వారిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని విన్నవిం చారు. మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి లు కుట్ర పూరి తంగా డిసెంబర్ 16 న మాచర్లలో గొడవలకు దిగి, టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు చేశారని, అలానే ఆస్తులను,వాహనాలను, తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని తగలబెట్టారని డిజిపి దృష్టికి ఎమ్మెల్యే జూలకంటి తీసుకొచ్చారు. అలానే ఎన్నికల సమయంలో రెంటాల, పాలువాయి గేటు, కండ్లకుంట, కేపీ గూడెం, కారంపూడిలలో పిన్నెల్లి సోదరుల కనుసన్నల్లో జరిగిన అల్లర్ల కేసులపై సమగ్ర దర్యాప్తు చేసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆయన కోరారు.

## ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోని ప్రైవేట్ స్కూల్స్ బీజేవైఎం నాయకుడు శివారెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 10)**

ప్రభుత్వ ఆదేశాలను ప్రవేట్ స్కూల్స్ యాజమాన్యం పట్టించుకోవట్లేదని బీజేవైఎం నాయకుడు శివారెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ప్రకటన విడుదల చేస్తూ అధికారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతల దృష్ట్యా పాఠశాలల్లో ఏపీ స్కూల్స్ ఒంటిపూట బడుల నిర్వహణపై పాఠశాల విద్యాశాఖ ఏపీ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 15 నుంచి ఏపీలో ఒంటిపూట బడులు ఉంటాయని తెలిపింది. ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు పాఠశాలల్లో తరగతులు జరుగుతాయని విద్యాశాఖ పేర్కొంది. కానీ చేజర్ల మండలంలోని ప్రవేట్ స్కూల్స్ మాత్రం పిల్లల ఆరోగ్యాలతో, ప్రభుత్వం ఆదేశాలను పట్టించుకోకుండా ఫీజుల కోసం ఇష్టనుప్రాకారం వ్యవహరిస్తున్నారు. మండల అధికారులకు తెలిసి కూడా ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని స్కూల్స్‌పై దృష్టి సారించాలని కోరారు.

## త్రిపురాంతకం విత్తన దుకాణాలు ఆకస్మిక తనిఖీ



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఏప్రిల్ 10)**

త్రిపురాంతకం మండలంలోని త్రిపురాంతకం గ్రామంలో ఉన్న లక్ష్మీ బాలాజీ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణము నందు వ్యవసాయ కమిషనర్ కార్యాలయం, గుంటూరు నందు విధులు నిర్వహిస్తున్న శ్రీ బాల భాస్కర్,సహాయ వ్యవసాయ సంచాలకులు, జి.మోహన్ కుమార్,వ్యవసాయ అధికారి వారి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పలు కంపెనీల ప్రత్తి విత్తనాల(వేద సీడ్స్,అమర్ బయోటెక్,టెర్రా అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్,రాశి సీడ్స్,నూజివీడు సీడ్స్, శ్రీ సత్య అగ్రి బయోటెక్ పీవీటీ ఎల్‌టీడీ)నమూనాలను నాణ్యత ప్రమాణ పరీక్షలైన హెర్బిసైడ్ టోలరెన్స్ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షల్లో అన్నీ నమూనాలు నాణ్యత ప్రమాణాలకు అనుగుణముగా ఉన్నట్లు గుర్తించారు. ఎవరైనా విత్తన డీలర్లు కల్తీ విత్తనములు అమ్మినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం, లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో వి.రమేష్, టెక్నికల్ వ్యవసాయ అధికారి ,జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం, ఒంగోలు, త్రిపురాంతకం మండల వ్యవసాయ అధికారి కె.నీరజ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పేదవారికి అందేలా చూడాలి

### మార్కాపురం అసెంబ్లీ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 10)**

బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్కాపురం అసెంబ్లీ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు ఆధ్వర్యంలో గావు చలో కార్యక్రమంలో భాగంగా పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మండలం నికరంపల్లె గ్రామంలో బిజెపి నాయకులు పర్యటించారు. రచ్చబండ కార్యక్రమం నిర్వహించి అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సచివాలయాన్ని గ్రామంలో ఉన్న పురాతన శివాలయాన్ని సందర్శించి దేవాలయంలో స్వచ్ఛభారత్ నిర్వహించి సచివాలయంలో ఉన్న వెల్ఫేర్ ఆఫీసర్ వసుంధర తో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పేదవారికి అందేటట్లు చూడాలని మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి పివి కృష్ణారావు కోరారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మని నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధానమిస్తుందని కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి మర్రిపూడి రామకృష్ణ, సానికొమ్మ వెంకటేశ్వరరెడ్డి, ఎస్సీ సెల్ నాగరాజు, మండల ఉపాధ్యక్షులు చదలవాడ సుబ్బారెడ్డి, ఆఫీస్ ఇంచార్జి దండబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు

## మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి








**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 10)**

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మండిపడ్డారు. హామిలు అమలు చేయమంటే రాజకీయ కక్ష సాధింపులు చేస్తున్నారన్నారు. జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో గురువారం జిల్లాలోని పలు నియోజకవర్గాల కన్వీనర్లు, ఆత్మకూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కన్వీనర్లతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజలు ఇచ్చిన హామిలు అమలు చేయమని బహిరంగంగా ప్రశ్నిస్తే వారిపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాజకీయ కక్ష సాధింపులు చేస్తున్నారని విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గత 10, 15 రోజుల నుంచి నెల్లూరు జిల్లాలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కూటమి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు అమలు చేయాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ఇచ్చిన హామిలపై ఆయన ప్రశ్నిస్తుండడంతో ఇలా ఆయనపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేశారన్నారు. నిన్నటి ఈనాడు దినపత్రికలో తొలి పేజిలోనే కాకాణి గోవర్ధన్ రెడ్డి గురించి పెద్ద ఆర్టికల్ ప్రచురించారని, ఆయన దోషి అంటూ రాశారని అన్నారు. గౌరవ కోర్టు తీర్పు ఏం ఇచ్చిదంటే దర్యాప్తు కొనసాగుతుంది, పూర్తి ఆధారాలు లేవు అంటూ తెలియచేసిందన్నారు. ఈనాడు వద్దనున్న ఆధారాలు కోర్టుకు ఎందుకు ఇవ్వలేదని, ఇది కుట్రగా భావిస్తున్నామన్నారు. తొలుత ఒక ఆరోపణ చేయడం, దానిని మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం, కేసులు నమోదు చేయించడం వంటి పనులు చేస్తున్నారని అన్నారు. పోసాని మీద కూడా ఇలాగే చేశారని, వారిని అనేక రకా లుగా ఇబ్బందులు పెట్టారన్నారు. టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామిలు అమలు చేయలేక ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టి దానిని సెన్సేషనల్ చేసి ప్రజలకు పక్కదారి పట్టించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ప్రస్తుతం అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగంలో ఇదొక భాగమని భావిస్తున్నామని, సాక్షాత్తు ముఖ్యమంత్రే ఒక సభలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి పనులు చేయవద్దని చెప్పారని, వైఎస్సార్సీపీకి 40 శాతం ప్రజలు ఓట్లు వేశారని, వారందరికి ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ది పొందకూడదా అని ప్రశ్నించారు. జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రతి రోజు ప్రశ్నిస్తున్నారు కాబట్టి, ప్రభుత్వ లోపాలను బయటపెడుతున్నారు కాబట్టి ఆయనను ఇబ్బంది పెట్టేలా చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెవెన్యూ నష్టాలు తగ్గించాలని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రవేశపెట్టారని, నెల్లూరుజిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పెటితే 10 నెలల వ్యవధిలో జరిగిన దోపిడి మీకే తెలుస్తుందన్నారు. ఇసుక, మైనింగ్, మట్టి ఇలా అన్ని చోట్ల జరుగుతున్న అవినీతి బయటపడుతుందన్నారు. 40 సంవత్సరాల టీడీపీ పార్టీ చరిత్రలో 20సంవత్సరాలు వారు అధికారంలో ఉంటే మిగిలిన 20 సంవత్సరాల్లో కాంగ్రెస్, వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాయని, అధికారం ఎప్పుడు శాశ్వతంగాఉండదని గుర్తుంచుకోవాలని అన్నారు. 10 నెలల కూటమి ప్రభుత్వ పాలన చూస్తే వైఎస్సార్సీపీ పార్టీ ఉండకూడదనే విధంగా సాగుతుందని, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అరెస్టులు చేయండి అనే విధంగా చేస్తున్నారని, 40 శాతం ప్రజలు వైఎస్సార్సీపీ వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నారని, అది 50 శాతానికి కూడా చేరుతుందన్నారు. 30 ఏళ్ల క్రితం నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తన తండ్రి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యేగా ఉన్నారని, ఉదయగిరికి సీయంగా ఆయన వచ్చిన సందర్భంగా అభివృద్ది గురించి ఆయనను అడిగిన వెంటనే స్పందించి స్టేజ్ మీదనే అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నారని, అలాంటి పాలన మంత్రి లోకేష్ నేర్చుకోవాలని, ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేసేలా పాలన సాగించాలని అన్నారు. కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిపక్ష పార్టీలో ఎవరైతే బలమైన గొంతు వినిపిస్తున్నారో , కూటమి ప్రభుత్వ పాలన ఎండ కడుతున్నారో వారిని భయపెట్టడానికి అక్రమ కేసులు పెట్టి పోలీస్ డిపార్ట్మెంట్ ని, అధికారులని ఎన్ని రకాలుగా వాడుకుంటుందో దానికి కాకాని గోవర్ధన్ రెడ్డిని వేధిస్తున్న తీరు ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళిని ఏ విధంగా వేధించారో ఇప్పుడు నెల్లూరు జిల్లాలో బలమైన వ్యక్తిగా ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్న కాకాని గోవర్ధన్ రెడ్డి పైనే కాకుండా వారి కుటుంబ సభ్యుల పైన కూడా కేసులు పెట్టి వేధించడం ఏదైతే జరుగుతుందో దానిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతి ఒక్కరం ఖండిస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ చూడని ఇటువంటి కక్షపూరిత రాజకీయాన్ని కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు మరి నాయకులు నేర్పిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుమారుడు లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో ఒక కొత్త వరవడిని తీసుకురావడంతో వారి పార్టీ నాయకులు కూడా అదే అనుసరిస్తున్నారు. ఈ విధంగా భయపెట్టడం వలన వైసీపీ నాయకులు , కార్యకర్తలు భయపడతారు అనుకుంటే అది మీ భ్రమ మాత్రమే. మేము అన్నిటికి సిద్ధపడే ఉన్నాం, మీ బెదిరింపులకు భయపడి వెనకడికి వేసే నాయకులు కార్యకర్తలు మా పార్టీలో లేరు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పేరుతో అనేక మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అవి అమలు చేయలేని పరిస్థితిలో ప్రజల దృష్టిని మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ఇటువంటి అక్రమ కేసులు బనాయిస్తున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో వారి ఎమ్మెల్యేలు ఎన్ని రకాలుగా దోచుకు తింటున్నారో అందరూ చూస్తున్నారు.

అనేక నియోజకవర్గాల్లో అక్రమ మైనింగ్, సముద్రపు ఇసుక, గ్రావెల్, రేషన్ బియ్యం లాంటివే కాకుండా మా కావలి నియోజకవర్గంలో బెట్టింగులు, క్యాసినో టైపు గేమ్స్ పెట్టి ఏ విధంగా ఆడిస్తున్నారో మనం చూస్తూనే ఉన్నామన్నారు. వీటన్నిటిని పక్కదారి పట్టించడంలో భాగంగా ఈరోజు కాకాని గోవర్ధన్ రెడ్డి మీద కానీ భవిష్యత్తులో మా మీద కానీ అక్రమ కేసులు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. వీటికి భయపడే ప్రసక్తే లేదు. వీటిని ప్రజలందరూ క్షుణ్ణంగా గమనిస్తున్నారు చంద్రబాబు అబద్ధపు హామీలు నమ్మి ఓటు వేసి జగన్మోహన్ రెడ్డికి అన్యాయం చేశామనే విధంగా గ్రామాలలో మహిళలు పశ్చాత్తాప పడుతున్నారు. ప్రజలందరూ మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయి ఎదురు చూస్తున్నారు. జమిలి ఎన్నికలు 2027 లో వచ్చినా, 2028లో వచ్చినా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి జగనన్నకు న్యాయం చేయాలని చూస్తున్నారు. కాబట్టి ఈరోజు మీరు చేసే ఈ కార్యక్రమాలు మళ్లీ మీకే ఎదురవుతాయని గుర్తుంచుకోండి. తెలుగుదేశం పార్టీకి తొత్తులుగా వ్యవహరించే అధికారులు ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదని గుర్తుంచుకోమని చెప్తున్నాను. ఈరోజు తెలుగుదేశం నాయకులు ఒత్తిడితో మీరు చేసే పనులు మీకు శాపాలుగా మారకుండా చూసుకోమని కోరుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలు వారికి ఇచ్చిన అవకాశాన్ని వినియోగం చేసుకొని ప్రజలకు మంచి చేసి మంచి పేరు తెచ్చుకోవాలి కానీ ఇటువంటి కక్షపూరిత రాజకీయాలు చేస్తే అవి తిరిగి మీ మెడకు కూడా చుట్టుకుంటాయని మర్చిపోవదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కిలివేట్ సంజీవయ్య , జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు బాల్రెడ్డి సుధాకర్ రెడ్డి , ఉంటే అశ్రిత్ రెడ్డి, మండల కన్వీనర్లు పిచ్చిరెడ్డి, శంకర్ రెడ్డి, అల్లా రెడ్డి ఆనంద్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆదిశేషయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశ్రమల వలన పొల్యూషన్ ఏర్పడి రోగాలకు గురవుతారు



### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు

### ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధం

### మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 10)**

మండలంలోని కరేడు గ్రామానికి గురువారం వైసీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు కలసి వినతి పత్రం సమర్పించారు. మా గ్రామానికి సంబంధించిన భూములను సోలార్ కంపెనీ వారికి, భారత్ పెట్రోలియం పరిశ్రమల వారికి కట్టబెట్టే విధంగా ఈ నెల 25వ తేదీన జీవో జారీ చేసినందున 11,500 ఓట్లు కలిగిన అతి పెద్ద పంచాయతీ అయిన కర్రేడు గ్రామం చిన్న భిన్నమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురై భూములు కోల్పోయి పరిశ్రమల వలన పొల్యూషన్ ఏర్పడి రోగాలకు గురి అవుతారని ప్రజలు భయాందోళన చెందుతున్న సందర్భంగా ప్రతిపక్ష పార్టీగా మీరు ప్రజా ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని వినతిపత్రం సమర్పించారు శ్రీనివాసులు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తను వ్యవహరిస్తానని ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉన్నానని మధుసూదన్ యాదవ్ తెలిపారని శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటన



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 10)**

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శుక్రవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు మినీ బైపాస్ రోడ్డులో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి నివాళులర్పిస్తారు. అనంతరం కడప జిల్లా బద్వేలు మార్గంలో సాయంత్రం నాలుగు గంటలకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఒంటిమిట్ట నందు శ్రీ సీతారామ కళ్యాణ మహెూత్సవములు పాల్గొంటారు. 12వ తేదీ శనివారం ఉదయం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో సీఎం ఆర్ ఎఫ్ ముఖ్యమంత్రి సహాయ నిధుల ద్వారా 47 కుటుంబాలకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఒంటిగంటకు విజయవాడకి వెళ్లనున్నట్లు కార్యాలయం సిబ్బంది ఓ ప్రకటనలో తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com